క్లుప్తంగా

పోలీసుల ఆకస్మిక తనిఖీ



తనిఖీ చేస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

గోదావరిఖని: స్థానిక ప్రధాన కేంద్రాల్లో గోదావరిఖని వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన చౌరస్తాలో వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి వాహనాలను తనిఖీ చేసి అనుమానం వచ్చిన వాహనాలను అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవించి వాహనాలు నడపొద్దని, వాహనాలకు అన్ని పేపర్లు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎస్సైలు, పోలీసులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక నిర్మాణ పనులు ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీ 18వ డివిజన్ అల్లూరు గ్రామంలో నిర్మించనున్న శ్మశాన వాటిక పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు, ఆర్జీ–2 సింగరేణి అధికారులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ మారెల్లి రాజిరెడ్డి, కాలనీ పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేశ్, కార్పొరేటర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం కృషిచేస్తుందన్నారు. నాయకులు మార్క రాజు, రాజిరెడ్డి, రాములు, రాజేశం, దశరథం, రాకేశ్ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: మండలంలోని మడక గ్రామంలోని చౌరస్తావద్ద బుధవారం ఆయన వాహనాలను పొత్కపల్లి ఎస్సై జి.అశోక్‌రెడ్డి తనిఖీ చేశారు. ఈ గ్రామం మీదుగా సుల్తానాబాద్, కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్లే పలు వాహనాలను తనిఖీ చేశారు. పొత్కపల్లి ఏఎస్సై సుధాకర్ పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తకు జాతీయ సేవారత్న అవార్డు



అవార్డు స్వీకరిస్తున్న రాజలింగం

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని సోమనపల్లికి చెందిన సామాజిక కార్యకర్త కత్తెరమల్ల రాజలింగం తన భార్య జ్ఞాపకార్థం కత్తెరమల్ల రాజేశ్వరి సేవా ట్రస్టు పేరుతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సోమవారం న్యూఢిల్లీలో బహుజన సాహిత్య అకాడమీ సంస్థ ప్రతినిధులు రాజలింగం సేవలు గుర్తించి జాతీయ సేవారత్న అవార్డు ప్రదానం చేశారు.

సీఎం కప్ జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ



విజేతలతో తహసీల్దార్, ఎస్సై, పీడీలు

రామగుండం: అంతర్గాం మండల కేంద్రంలోని క్రీడా మైదానంలో సీఎం కప్–2024 జిల్లా స్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. మహిళల ఫుట్‌బాల్ విన్నర్‌గా ధర్మారం మండలం జట్టు, పాలకుర్తి మండల జట్టు రన్నర్‌గా నిలిచింది. పురుషుల ఫుట్‌బాల్ పోటీల్లో అంతర్గాం జట్టు విజేతగా నిలవగా, రామగుండం (గోదావరిఖని) జట్టు రన్నర్‌గా నిలిచింది. ఫిజికల్ డైరెక్టర్స్ తుల శోభారాణి, సోమశేఖర్, మాధవి, ఖాజాబీ, శ్రీవిష్ణు, శ్రీనివాస్, విజయ్, జావీద్ పాల్గొన్నారు. విజేతలను తహసీల్దార్ తూం రవీందర్, ఎస్సై బోయ వెంకటస్వామి, ఫుట్‌బాల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గణపతి, జిల్లా అధ్యక్షుడు నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి నరేశ్, కోచ్ వెంకట్రావు, సామల సత్యనారాయణ, చీఫ్ కోచ్ విజయ్, కృష్ణమూర్తి అభినందించారు.

భూనిర్వాసితులకు పరిహారం అందించాలి

మంథని: నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవే రహదారి నిర్మాణంలో భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు తగు పరిహారం చెల్లించాలని మంథని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం హైదరాబాద్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందజేశారు. మంథని మండలం పుట్టపాకకు చెందిన సుమారు 20మంది భూనిర్వాసిత రైతులతో కలిసి మంత్రిని కలిసి రైతుల సమస్యలు వివరించారు. సరైన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పేర్కొన్నట్లు శ్రీనివాస్ తెలిపారు. రైతులు తిరుపతిరెడ్డి, సంతోష్, ప్రభాకర్, గణేశ్, చంద్రమూర్తి, రాజశేఖర్, అచ్చిబాబు, సాయికృష్ణ ఉన్నారు.

డిమాండ్లు పరిష్కరించాలి

పెద్దపల్లిరూరల్: ప్రభుత్వం పేద ప్రజలకు ఉచిత విద్య, వైద్యం, ఉపాధి, భూమి, ఇల్లు అందించాలని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ మహరాజ్, జిల్లా కన్వీనర్ గణేశ్ మహరాజ్ డిమాండ్ చేశారు. నిరసనకు సంబంధించిన పోస్టర్‌ను బుధవారం ఆయన ఆవిష్కరించారు. 20న జిల్లా కేంద్రంలో ఆమరణ నిరాహార దీక్ష చేయనున్నట్లు పేర్కొన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి

- ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు

రామగిరి: సింగరేణి ఉద్యోగుల భద్రత అవగాహన కోసమే ప్రతీ ఏటా భద్రతా పక్షోత్సవాలు నిర్వహిస్తున్నామని ఆర్జీ–3 జీఎం నరేంద్ర సుధాకర్‌రావు అన్నారు. 55వ భద్రత పక్షోత్సవాలను పురస్కరించుకుని ఆర్జీ–3 ఏరియాలోని 132 కేవీ సబ్‌స్టేషన్ భద్రత తనిఖీ బృందం కన్వీనర్ కె.దామోదర్‌రావుతో కలిసి పర్యటించారు. ముందుగా అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జీఎం మాట్లాడుతూ విద్యుత్ ఉపకరణాలు ఉపయోగించేటప్పుడు భద్రతా నియమాలు పాటించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉండొద్దని, తగిన జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. సింగరేణి సంస్థను ప్రమాదరహిత సంస్థగా తీర్చిదిద్దాలన్నారు. గతేడాది వార్షిక భద్రతా పక్షోత్సవాల్లో సాధించిన బహుమతులను ప్రధానం చేశారు. పనిస్థలంలో చేపడుతున్న భద్రత చర్యలను పరిశీలించారు. వివిధ రికార్డులను తనిఖీ చేశారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఎం.రామచంద్రారెడ్డి, కోట రవీందర్‌రెడ్డి, ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్‌బాబు, తనిఖీ బృందం సభ్యులు వి.నరేంద్ర కుమార్, అప్పారావు, రాజ్‌కుమార్, నాగసాయి సందీప్, కోదండరాం పాల్గొన్నారు.



బహుమతి అందజేస్తున్న జీఎం ఎన్.సుధాకర్‌రావు, తనిఖీ బృందం కన్వీనర్ దామోదర్‌రావు

పేద విద్యార్థుల భోజనంపై పట్టింపేది?

ముత్తారం: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థుల భోజన వసతిపై సర్కార్‌కు పట్టింపు లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. మండలంలోని ధర్యపూర్ మోడల్ స్కూల్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ ఈ పాఠశాలలో వారంరోజుల నుంచి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టడం లేదని తెలియడంతో పరిశీలనకు వచ్చినట్లు తెలిపారు. 8నెలల నుంచి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బిల్లులు రాకపోవడంతో భోజనం నిలిపి వేశారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పేద విద్యార్థులకు కనీసం మధ్యాహ్న భోజన పెట్టడం లేదని విమర్శించారు. మాజీ ఎంపీపీలు జక్కుల ముత్తయ్యపటేల్, అత్తె చంద్రమౌళి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్‌రెడ్డి, మాజీ సర్పంచుల కన్వీనర్ నూనె కుమార్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.



వివరాలు తెలుసుకుంటున్న పుట్ట మధు

మల్లయ్య సేవలు మరువలేనివి

కమాన్‌పూర్: కమాన్‌పూర్ పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ పొట్ల మల్లయ్య సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు. మండలంలోని నాగారంలో మల్లయ్య ప్రథమ వర్ధంతని పురస్కరించుకొని మల్లయ్య విగ్రహాన్ని ఆవిష్కరించారు. బీఆర్‌ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బొమ్మగాని అనిల్, ఉప్పరి శ్రీనివాస్, మేకల సంపత్, కొండ వెంకటేశ్, రాసకొండ రవి, నీలం శ్రీనివాస్, నాగరాజు, తిరుపతి పాల్గొన్నారు.

ఏరియా వర్క్‌షాప్‌లో రక్షణ పక్షోత్సవాలు



రక్షణపై నాటిక ప్రదర్శిస్తున్న ఉద్యోగులు

గోదావరిఖని: రక్షణ పక్షోత్సవాలను బుధవారం ఆర్జీ–2 ఏరియా వర్క్‌షాప్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్‌లో రక్షణ చర్యలను తనిఖీ చేశారు. ఆర్జీ–2 జీఎం వెంకటయ్య, కన్వీనర్ దామోదర్‌రావు మాట్లాడుతూ మానవ తప్పిదాలతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అలసత్వం, నిర్లక్ష్యం వీడి చేస్తున్న పనిపై శ్రద్ధ పెట్టాలన్నారు. అనంతరం ఉద్యోగులతో రక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ మేరకు రక్షణపై నాటిక ప్రదర్శించారు. బ్రాంచి సెక్రటరీ జీగురు రవీందర్, ఏరియా ఇంజినీర్ నర్సింహారావు, ఎస్‌వోటూ జీఎం రాముడు, ఏరియా రక్షణ అధికారి సంతోష్‌కుమార్, వర్క్‌షాప్ డీజీఎం ఎర్రన్న పాల్గొన్నారు.

సీఎం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

మంథని: సీఎం రేవంత్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు అన్నారు. మంథని మున్సిపల్ కార్యాలయం ఎదుట బుధవారం కార్మికులు చేస్తున్న ధర్నాలో ఆయన పాల్గొన్నారు. గణేశ్, సందీప్, సురేశ్, లింగయ్య, చందు, గట్టయ్య, రాజయ్య, పోచమ్మ, భాగ్య, సుక్కమ్మ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

సుల్తానాబాద్: మున్సిపల్ కార్మికులకు రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముత్యంరావు కోరారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ పిలుపు మేరకు బుధవారం విధులు బహిష్కరించి నిరాహార దీక్షలు ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ మేనేజర్ అలిమొద్దీన్‌కు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పాక మహేశ్ వినతిపత్రం అందజేశారు. డిసెంబర్ 21న నిర్వహించే చలో హైదరాబాద్ ధర్నాలో పాల్గొనాలని మున్సిపల్ కార్మికులకు పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య, మాతంగి రాజమల్లు, పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షుడు ఆరెపల్లి చంద్రయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు అంజయ్య, రామ్మూర్తి, మల్లేశ్, సురేశ్, లక్ష్మణ్, లక్ష్మి, రమేశ్, లక్ష్మణ్, శ్రీనివాస్, మధు, నరసింగం, మల్లమ్మ, పోచయ్య, సుమన్ పాల్గొన్నారు.

సీఎం కప్ జిల్లా పోటీలకు ఏర్పాట్లు

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఈ నెల 19 నుంచి 21 వరకు జరిగే జిల్లాస్థాయి పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి సురేశ్ తెలిపారు. బుధవారం ఆయన ఎస్‌జీఎఫ్ డివిజన్ సెక్రటరీ దాసరి రమేశ్, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ముస్త్యాల రవీందర్, అమిరిశెట్టి తిరుపతి, పీడీ ప్రణయ్‌తో కలిసి ఏర్పాట్లు పరిశీలించారు. లోపల అథ్లెటిక్స్, ఖోఖో పోటీలు, వాలీబాల్, కబడ్డీ కోర్టుల్లో వాలీబాల్, కబడ్డీ పోటీలు, హాకీ మైదానంలో బేస్‌బాల్, క్రీడా పాఠశాలల్లో జూడో పోటీలు జరగనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

యేసు మార్గం అనుసరణీయం

గోదావరిఖనిటౌన్: ప్రపంచానికి శాంతిని చాటిన యేసు మార్గం అనుసరణీయమని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టి.శ్రీనివాసరావు అన్నారు. గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ముందస్తు క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొటం సతీశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి జీవన్ సూరజ్‌సింగ్, జూనియర్ సివిల్ జడ్జి నల్లాల వెంకట సచిన్‌రెడ్డి, బార్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్, ప్రకాశ్, లింగస్వామి, భానుకృష్ణ, మహేందర్, వరలక్ష్మి పాల్గొన్నారు.


జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపిక



ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

గోదావరిఖనిటౌన్: స్థానిక పీజీ యూనివర్సిటీకి చెందిన సోగాల అక్షర్, బండి ఆనంద్ జాతీయస్థాయి స్విమ్మింగ్ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రమాకాంత్ తెలిపారు. 100, 50 మీటర్ల బ్రెస్ట్ స్ట్రోక్ విభాగంలో ఎంపికయ్యారని, ఈ నెల 21 నుంచి 23వరకు చెన్నైలోని ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీలో నిర్వహించే సౌత్ వెస్ట్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ స్విమ్మింగ్ పోటీల్లో పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు.

జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు ఎంపిక



అభినందిస్తున్న చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లి గాయత్రి డిగ్రీ–పీజీ కళాశాలకు చెందిన పీజీ సెకండియర్ చదువుతున్న అప్పన్నపేటకు చెందిన పిడుగు శ్రీకాంత్ ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ బుధవారం తెలిపారు. ఈనెల 25 నుంచి పంజాబ్‌లో జరిగే జాతీయ పోటీలకు హాజరవుతారని పేర్కొన్నాడు. ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• భక్తిశ్రద్ధలతో ధనుర్మాస పూజలు

రామగుండం: పట్టణంలోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయ సముదాయంలో ఉన్న శివాలయంలో 16వ తేదీ నుంచి ధనుర్మాస పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ పూజారి కమ్మల చంద్రశేఖరశర్మ తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ప్రతీరోజు శివాలయంలో పంచామృతాలతో అభిషేక పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

• కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలి

గోదావరిఖని: సింగరేణి కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయాలని ఆర్జీ–1 కార్యదర్శి మెండె శ్రీనివాస్ కోరారు. ఏరియా వర్క్‌షాప్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పోస్టర్ విడుదల చేశారు. అసెంబ్లీ, సింగరేణి ఎన్నికల్లో ఇప్పుడున్న ప్రభుత్వం సింగరేణి కార్మికులకు సొంతిల్లు అమలు చేస్తామని, అలవెన్స్‌లపై ఇన్‌కమ్ ట్యాక్స్ రద్దు చేస్తామని, మారుపేర్ల సమస్య పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ గెలిచి ఏడాది గడిచినా అమలు కాలేదన్నారు. ఏరియా వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి నంది నారాయణ, సంతోష్, బాదె రవి, బొద్దుల ఓదెలు, బొడ్డుపల్లి రవి, సంతోష్, అరణ్య, కార్మికులు పాల్గొన్నారు.

• రాములు స్థూపం కూల్చడంపై ధర్నా

కోల్‌సిటీ: గోదావరిఖనిలోని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు రాములు స్థూపాన్ని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కూల్చివేయడాన్ని నిరసిస్తూ బుధవారం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఐఎఫ్‌టీయూ జిల్లా కమిటీల నాయకులు బల్దియా కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.రాజన్న మాట్లాడారు. మెడికల్ కాలేజీ రోడ్డు వెడల్పు అంటూ, ఎలాంటి సమాచారం ఇవ్వకుండా స్థూపాన్ని కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీకి వినతిపత్రం అందజేశారు. నాయకులు ఎ.వెంకన్న, ఇ.నరేశ్, చిలుక శంకర్, మల్లేశ్, చంద్రయ్య, దుర్గయ్య, రాయమల్లు, తిరుపతి, కుమార్, అజయ్, మల్లేశ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

• మహాసభలు విజయవంతం చేయాలి

గోదావరిఖని: హైదరాబాద్‌లో జరిగే ఏఐడీఆర్‌డీఎం రెండో జాతీయ మహాసభలు విజయవంతం చేయాలని ఏఐటీయూసీ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోచం కోరారు. స్థానిక భాస్కర్‌రావుభవన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన కరపత్రాలు విడుదల చేశారు. దళితహక్కుల పోరాట సమితి రామగుండం నగరసమితి ఆధ్వర్యంలో జాతీయ మహాసభలు వచ్చేనెల 5, 6, 7 తేదీల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నాయకులు మద్దెల దినేశ్, ఎర్రల రాజయ్య, తొడుపునూరి రమేశ్‌కుమార్, శనిగరపు తిరుమల, ఎంఎగౌస్, గంగారపు ప్రసాద్, జి.చంద్రయ్య, సిరిసిల్ల మల్లేశ్ పాల్గొన్నారు.

• మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలి

పెద్దపల్లిరూరల్: మున్సిపల్ కార్మికులకు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో రాబోయే రోజుల్లో పోరాటాలు తెలిపారు. జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్, ఆరెపల్లి చంద్రయ్య, వెంకటస్వామి ఉన్నారు.

• పుట్ట మధు ఆరోపణలు అర్థరహితం

రామగిరి: కమాన్‌పూర్ మాజీ జెడ్పీటీసీ పుట్ట మధు దుద్దిళ్ల సోదరులపై చేసిన ఆరోపణలు అర్థరహితమని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకుడు బర్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య అన్నారు. మండలంలోని సెంటినరికాలనీ శ్రీపాద భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. తమ నాయకులపై అబద్ధ ప్రచారాలు మానుకోవాలన్నారు. నాయకులు గంట వెంకటరమణారెడ్డి, ముస్త్యాల శ్రీనివాస్, కొరుకొప్పుల తులసీరాంగౌడ్, దాసరి శివ, వీరవేన శ్రీనివాస్, ఉడుత శంకర్, సిద్దం రాంనారాయణ, పెరుమాండ్ల ప్రసాద్, తాటి సతీశ్, మల్లారి మల్లారెడ్డి పాల్గొన్నారు.

• మాతాశిశు ఆరోగ్య కేంద్రంపై పట్టింపేది?

మంథని: మంథనిలోని మాతాశిశు ఆరోగ్య కేంద్రంపై పట్టింపు కరువైందని మాజీ జెడ్పీటీసీ తగరం సుమలత ఆరోపించారు. బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి బుధవారం మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ఆమె సందర్శించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర మంత్రిగా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నియోజకవర్గంలో ఇలాంటి పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో గైనకాలజిస్టు వైద్యురాలిని నియమించి ఆరోగ్య కేంద్రంపై ప్రత్యేక దృష్టిసారించాలని డిమాండ్ చేశారు. బుద్దార్థి రాణి, ఆరెపల్లి తిరుమల, పుప్పాల భాగ్య, కొట్టె పద్మ, ఏగోలపు శంకర్ గౌడ్, తగరం శంకర్‌లాల్, అసిఫ్, ఇర్ఫాన్ ఉన్నారు.

• అయ్యప్పస్వామికి అభిషేకం

సుల్తానాబాద్: మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీశ్రీశ్రీ ధర్మశాస్త అయ్యప్ప ఆలయంలో స్వామివారి మూల విరాట్టుకు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అభిషేకం నిర్వహించారు. అర్చకులు రవీందర్ ఆచార్యుల సారథ్యంలో ఫలాభిషేకం, మంత్రపుష్పం గావించారు.

యువత క్రీడల్లో నైపుణ్యం పెంచుకోవాలి



విజేతలతో రఘువీర్‌సింగ్

జూలపల్లి: గ్రామీణ యువత క్రీడల్లో నైపుణ్యం పెంచుకునేందుకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, నేనున్నా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు రఘువీర్ సింగ్ అన్నారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బ్లాక్ లెవల్ క్రీడాపోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు. విజేతలకు నగదు బహుమతితో పాటు క్రీడా కిట్లు అందజేశారు. జిల్లా యూత్ అధికారి రాంబాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విశ్వప్రసాద్, వలంటీర్ మహేశ్, పీడీ నాగరాజు పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

సింగరేణి వేడుకలు ఆర్భాటంగా నిర్వహించాలి

గోదావరిఖని: సింగరేణి ఆవిర్భావ వేడుకలను ఆర్భాటంగా నిర్వహించాలని ఆర్జీ–1 జీఎం లలిత్ కుమార్ ఆదేశించారు. స్థానిక జవహర్‌లాల్‌నెహ్రూ స్టేడియంలో గురువారం ఏర్పాట్లకు సంబంధించిన పనులను ఆయన పర్యవేక్షించారు. స్టేడియంలో వివిధ కళాకృతులను ఏర్పాటు చేయాలని, సభావేదిక ఆకట్టుకునేలా ప్రత్యేక అలంకరణ చేయాలన్నారు. ఈసారి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అధిక సంఖ్యలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొననున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పలు డిపార్ట్‌మెంట్ల స్టాల్స్, ఎగ్జిబిషన్ స్టాల్స్, సేవా ఉత్పత్తులు, సేవాసభ్యుల తిను బండారాల స్టాల్స్, ఫొటోఎగ్జిబిషన్ గ్యాలరీ, ఆకట్టుకునే జబర్దస్త్ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే వారికి సౌకర్యాలు కల్పించాలన్నారు. జీఎం వెంట ఇన్‌చార్జి ఎస్‌వోటూ జీఎం ఆంజనేయప్రసాద్, ఏజెంట్ చిలుక శ్రీనివాస్, డీజీఎం పర్సనల్ కిరణ్‌బాబు, ఏరియా ఇంజనీర్ డీవీరావు, సివిల్ ఎస్ఈ వరప్రసాద్, కుమారస్వామి, జితేందర్ సింగ్, కర్ణ, సారంగపాణి, డినిల్‌కుమార్, వీరారెడ్డి ఉన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న జీఎం లలిత్‌కుమార్

సింగరేణి ఉద్యోగులకు క్వార్టర్ల కౌన్సెలింగ్

రామగిరి: ఆర్జీ–3, ఏపీఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు బుధవారం జీఎం ఎస్.సుధాకర్‌రావు ఆదేశాల మేరకు క్వార్టర్ల కౌన్సెలింగ్ నిర్వహించారు. 161 ఖాళీ క్వార్టర్లు ఉండగా ఫ్రెష్ అలాట్‌మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కోసం 43 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి తెలిపారు. 8 మంది ఉద్యోగులు హాజరై 7 మంది క్వార్టర్లు ఎంపిక చేసుకున్నారని, వారికి త్వరలోనే అలాట్‌మెంట్ లెటర్స్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పర్సనల్ మేనేజర్ బి.సుదర్శనం, డీపీఎం గుర్రం శ్రీహరి, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, సత్రం సమ్మయ్య, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య పాల్గొన్నారు.



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

మహిళలకు ఆటల పోటీలు

రామగిరి: సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం సెంటినరికాలనీ సీఈఆర్ క్లబ్‌లో మహిళలకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సేవా అధ్యక్షురాలు నరేంద్ర అలివేణి, కొప్పుల విజయలక్ష్మి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు సెంటినరికాలనీ రాణిరుద్రమ దేవి క్రీడా ప్రాంగణంలో 23న సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న సింగరేణి వేడుకల్లో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, డీపీఎం గుర్రం శ్రీహరి, సేవా కార్యదర్శి కె.మల్లేశ్వరి, సంయుక్త కార్యదర్శి ఆర్.ఉమాదేవి, సేవా కోఆర్డినేటర్ సుధాకర్, నిర్వహకులు నాగరాజు,రవి, సేవాసభ్యులు పాల్గొన్నారు.



ఆటల పోటీలు ప్రారంభిస్తున్న సేవా అధ్యక్షురాలు ఎన్.అలివేణి, కె.విజయలక్ష్మి

సింగరేణి కుటుంబాలకు ఉచిత గుండె వైద్య శిబిరం

కోల్‌సిటీ: గోదావరిఖని ఫైవింక్లయిన్ ఏరియాలోని సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబాలకు బుధవారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి వచ్చిన వారికి ఆస్పత్రి డాక్టర్ శ్రీనివాస్ ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ తదితర వైద్య పరీక్షలు చేశారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ మాట్లాడుతూ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులకు, స్థానిక ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలు అందించాలన్న లక్ష్యంతోనే ఈ వైద్యశిబిరం నిర్వహించినట్లు పేర్కొన్నారు. 33వ డివిజన్ కార్పొరేటర్ దొంత శ్రీనివాస్, ఎం.శంకర్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, బొంగోని హరీశ్, యూనస్ పాల్గొన్నారు.



పరీక్షలు చేయించుకుంటున్న కార్పొరేటర్ శ్రీనివాస్

ప్రేమ, క్షమాపణలోనే దైవత్వం దాగి ఉంది

గోదావరిఖనిటౌన్: తోటివారిని ప్రేమించడం, జరిగిన తప్పులను క్షమించడంలోనే దైవత్వం దాగి ఉందని రెవ పాల్సన్ రాజు అన్నారు. ఇంటర్ డినోమినేషన్ పాస్టర్స్ ఫెలోషిప్ సంఘం ఆధ్వర్యంలో స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో నిర్వహించిన గ్రాండ్ క్రిస్మస్ వేడుకల ముగింపు కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పాస్టర్ జయప్రకాశ్‌తో పాటు ఆయన మాట్లాడారు. సంఘం అధ్యక్షుడు ఎం.మహిపాల్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ బి.రవిపాల్, జనరల్ సెక్రటరీ డిలైట్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ జె.ప్రహర్ష, సెక్రటరీ డి.గాబ్రియల్, మీడియా కోఆర్డినేటర్ విలాసాగరపు శ్రీనివాస్ పాల్గొన్నారు.



కమాన్‌పూర్: మండలంలోని గుండారంలో హరితహారంలో ఏర్పాటు చేసిన వన నర్సరీలోకి సెప్టిక్ ట్యాంకు నీళ్లు వస్తున్నాయని సిబ్బంది పేర్కొంటున్నారు. నర్సరీ పక్కనే ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రహరీ పక్కన ఏర్పాటు చేసిన సెప్టిక్ ట్యాంకు నిండిపోయి అందులో నుంచి మురుగునీరు బయటికి వస్తుండడంతో దుర్వాసన వస్తోంది. దీంతో పాటు మురుగు నీరు నర్సరీలోకి వస్తోందని ట్యాంకు నుంచి మురుగునీరు బయటికి రాకుండా చూడాలని నర్సరీ సిబ్బంది కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500